తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
03 డిసెంబర్ 2025
పేజీలు : 12
Follow :

# హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు



**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణాన్ని రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీలలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు అంద రూ కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులు దిశానిర్దేశం చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, కమ్యూనిటీ హాళ్లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, డివైడర్లపై సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకం, జంక్షన్‌ల సుందరీకరణ వంటి అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి వివరంగా పరిశీలించారు. పలు పనులు నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను ఆలస్యం చేసే కాంట్రాక్టర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీ రోడ్ల పెండింగ్ పనులను డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలని, ఎల్లమ్మ చెరువు సుందరీకరణను మార్చి 31లోపు పూర్తిచేయాలని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. సిద్దేశ్వరాలయం వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనుల్లో టెక్నికల్ సమస్యలు లేకుండా వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. పద్మశాలి, గౌడ్, బంజారా, మైనారిటీ, వైశ్య, విశ్వబ్రాహ్మణ, రెడ్డి, మున్నూరు కాపు, రజక, యాదవ కమ్యూ నిటీ హాళ్లలో ఉన్న పెండింగ్ పనులను త్వరి తగతిన పూర్తిచేయాలని మంత్రి అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు కూడా తక్షణమే ప్రారంభం కావాల్సిందని స్పష్టం చేశారు. పట్ట ణంలో పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రతిపాదించాల్సిన పనులపై సమగ్ర నివేదిక ఇచ్చేందుకు మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కమిటీ డిసెంబర్ 15లోపు మిగతా7లో



# ఎస్టి హాస్టల్లో ఫుడ్ పాయిజన్

◆ 15 మంది విద్యార్థులకు అస్వస్థత

**గద్వాల టౌన్ డిసెంబర్2 జనంసాక్షి**



జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని భీంనగర్ కాలనీలో ఉన్న యస్.టీ హాస్టల్‌లో మంగళవారం ఉదయం విద్యార్థులు తీసుకున్న అల్పాహారం కారణంగా గంటల వ్యవధిలోనే కలకలం రేపింది. తిన్న తర్వాత కొంతసేపటికే వాంతులు, కడుపు నొప్పితో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్‌లో మొత్తం 120 మంది విద్యార్థులు ఉండగా,వారిలో 15 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత కనిపించడంతో హాస్టల్ వార్డెన్, సిబ్బంది గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అల్పాహారంగా ఉప్మా, అరటిపండు, రాగి జావా,బిస్కెట్లు ఇచ్చినట్లు హాస్టల్ వర్గాలు పేర్కొన్నాయి. వీటిలో ఏదో ఒక ఆహార పదార్థం కారణంగా ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. 15 మంది విద్యార్థులకు వైద్యులు అతివేగంగా వైద్య సిబ్బందితో కలిసి అవసరమైన మెరుగైన చికిత్స అందించారు. పిల్లల ఆరోగ్యం స్థిరంగా ఉన్నారని వైద్యులు వెల్లడిం చడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు విచారణకు సిద్ధమయ్యారు.

# నేటి నుండి 3వ విడత నామినేషన్ల స్వీకరణ

**జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 02 ( జనం సాక్షి)** గ్రామ పంచాయతీ మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో 17 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడవ విడతగా కల్హేర్, కంగ్టి ,మనూరు, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల పరిధిలోని 234 గ్రామ పంచాయతీలు,1960 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగు తుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు



నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చనితెలిపారు. డిసెంబర్ 05 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# భార్యను చంపి.. భర్త ఆత్మహత్య

**టేక్మాల్, డిసెంబర్ 2 (జనం సాక్షి)**



భార్యను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బర్దిపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. శ్రీశైలం (38) మంజుల (34) ఈ దంపతు లకు ఒక కుమారుడు ఉన్నాడు మంగళ వారం ఉదయం, శ్రీశైలం తన భార్య మంజులను హత్య చేసి, ఆ తర్వాత అతను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకు కుటుంబ కలహాలే కారణమని తెలుస్తుంది. కొడుకు ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్న శంకరంపేటలో దారుణం

## రెండేళ్ల కొడుకును చంపి ఉరేసుకున్న తల్లి

**చిన్న శంకరంపేట డిసెంబర్ 2 (జనం సాక్షి)**

రెండేళ్ల కుమారుడిని చంపి తల్లి ఉరివేసుకున్న సంఘటన చిన్న శంకరంపేట మండలంలో చోటుచేసుకుంది. ఖాజాపూర్ గ్రామానికి చెందిన అఖిల 23 సంవత్సరాలు ఇవాళ ఉదయం ముందుగా ఇంట్లో తన కొడుకు రియాన్స్ గౌడ్ రెండు సంవత్సరాలు ను ఉరేసి తర్వాత తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మూడు నెలల క్రితం ఆటో నడుపుకునే తన భర్త ప్రవీణ్ గౌడ్ అనుమా నాస్పదంగా మృతి చెందాడు. ఒకే ఇంట్లో భర్త చనిపోయిన మూడు నెలలకే కొడుకుకు ఉరేసి తల్లి ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. ఇట్టి విషయం తెలుసుకున్న రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్ శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ పోస్టుమార్టం నిమిత్తం రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించి ఘటనా స్థలానికి చేరుకొని కేసు విచారణ జరుపుతు న్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో నిధులు విడుదల చేయాలని డిమాండ్

**హుస్నాబాద్, డిసెంబర్ 2 జనం సాక్షి:** ప్రజాపాలన ఉత్సవాల సందర్భంగా రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనకు రానుండటంతో, ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేసి అవసరమైన నిధులను కేటాయించాలని స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు.

అకాల వర్షాలతో రైతులు భారీగా నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు నష్టపరిహారం అందకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని వారు పేర్కొన్నారు.

రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించడంతో పాటు సబ్సిడీ ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలను త్వరితగతిన అందించాలని కోరారు. గౌరెల్లి, చౌటపల్లి గ్రామాల్లో ప్రాజెక్టులకు, ఇండస్ట్రియల్ ఏరియాల కోసం భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ విలువ మేరకు పరిహారం చెల్లించాలని కూడా విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితమైపోయాయని, ఈ పనులకు వెంటనే నిధుల విడుదల అవసరమని వారు అన్నారు. మున్సిపల్ పరిధిలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం, అర్బన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సబ్ కోర్టును తక్షణమే స్థాపించాలని కోరారు.

విదేశీ విద్య కోసం రెడ్డి కార్పొరేషన్‌కు 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయించి విద్యార్థులకు ప్రభుత్వ సహాయం అందించాలన్నారు.

పొట్లపల్లి గ్రామంలోని స్వయం భూ రాజా రాజేశ్వర స్వామి దేవాలయం, కట్కూరు గ్రామంలో ఉన్న కాకతీయుల కాలంనాటి త్రికుటాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, పురాతన దేవాలయాలను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు.

రైతుల భూములు కోల్పోయిన వారికి అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు సబ్సిడీలు, ట్రాక్టర్లు, పరికరాల పంపిణీ వంటి అంశాలలో అసలు పురోగతి చూపలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## హుస్నాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

**హుస్నాబాద్, డిసెంబర్ 1 జనం సాక్షి:** గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజల్లో నమ్మకం పెంచే లక్ష్యంతో హుస్నాబాద్ డివిజన్ ఏసీపీ



సాధానందం ఆధ్వర్యంలో మహమదాపూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొనాలని ఏసీపీ సూచిం చారు. శాంతిభద్రతలకో విఘాతం కలిగించే వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరి గా పాటించాలని, ఎలాంటి ప్రలోభాలు లేదా బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలను హెచ్చరించారు. ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలంటే సంబంధిత తహసీల్దార్ మరియు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా 8712667352 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోహెడ ఎస్సై అభిలాష్, ఏ.ఎస్సై మనమ్మతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సిద్ధం

**- 19వ వార్డులో ఆహ్వాన పత్రాల పంపిణీ**

**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:** ఈ నెల తేదీ 03-12-2026 బుధవారం నాడు హుస్నాబాద్ పట్టణానికి విద్య, వైద్యం, రోడ్లు, రవాణా సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, హుస్నాబాద్ 19వ వార్డు ప్రజలకు ఆహ్వాన పత్రాలు అంద జేసి సభకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు 19వ వార్డు ఇంచార్జి సావుల రాజయ్య, దొబ్బల అనిల్, సావుల అశోక్, బత్తుల రవీందర్, దండి లక్ష్మి-కొమురయ్య, గడిపే బాలు, బెజ్జంకి సతీష్, మాచర్ల శ్రీను, 19వ వార్డు సోషల్ మీడియా కన్వీనర్ అంతేరుపుల రాజు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు వేగం

**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణానికి ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఏ. రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంగా, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తరి పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మల్లె చెట్టు చౌరస్తాలో ప్రముఖ సంఘసేవకులు, రాష్ట్ర గవర్నర్ గారిచే సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్‌కి ఆహ్వాన పత్రికను అందజేశారు. మాజీ కౌన్సిలర్ దండు లక్ష్మి, బసవరాజు, కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సహకారంతోనే ప్రశాంతంగా స్థానిక ఎన్నికలు

**- హద్నూర్ ఎస్సై సుజిత్**

**న్యాల్ కల్, డిసెంబర్ 02, (జనం సాక్షి) :** పార్టీలకతీతంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతోనె స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరుగును ఉన్నాయని, అందుకు ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారాన్ని అందించాలని స్థానిక ఎస్సై సుజిత్ కోరారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలకు గాను 8 క్లస్టర్లుగా విభజించి,5 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ కేంద్రాలైన న్యాల్ కల్, మిర్జాపూర్(బి), గుంజేటి, మామిడిగి, చాల్కిలో.. స ర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్ల దరఖాస్తులను సమ ర్పించాలని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమ యంలో అభ్యర్థితో పాటు ఇద్దరికి మించి ఇతర వ్యక్తులు ఉండకూడదని, తహసిల్దార్ అనుమతి లేకుండా ర్యాలీలు చేపట్టకూడదని, సామాజిక మాధ్యమాల్లో రెచ్చ గొట్టే విధంగా ప్రచారం చేయడం, శాంతి భద్రతలను వి ఘాతం కలిగిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీక రణ కొనసాగనుంది. ఈనెల మూడు, నాలుగు, ఐదు, తేదీల్లో మూడు రోజుల పాటు నామినేషన్ల సేకరణ జరగనుంది.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు హుస్నాబాద్‌లో ట్రాఫిక్, పార్కింగ్ మార్గదర్శకాలు




**హుస్నాబాద్, డిసెంబర్ 1 జనం సాక్షి :** హుస్నాబాద్‌లో డిసెంబర్ 3న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం ప్రత్యేక ట్రాఫిక్, పార్కింగ్ సూచనలు విడుదల చేశారని ఏసీపీ సదానందం తెలిపారు. సభ ప్రాంతంలో రద్దీ తగ్గించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ మార్గదర్శకాలు అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భీమదేవరపల్లి, ఎక్కతుర్తి, సైదాపూర్ మండలాల నుండి వచ్చే ప్రజలు పోతారం గ్రామం దాటిన తరువాత భారత్ పెట్రోలియం బంక్ పక్కనుండి శాతవాహన డిగ్రీ కాలేజ్ వైపు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను వినియోగించాల్సి ఉంటుంది. హుస్నాబాద్, కోహెడ, చిగురుమామిడి మండలాల నుండి వచ్చే వాహనదారులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఉన్న సొసైటీ బ్యాంకు వద్ద నుండి నేరుగా కేటాయించిన పార్కింగ్ స్థలాలకు చేరుకోవాలి. అక్కన్నపేట్ మండలం నుండి వచ్చే ప్రజలు కిషన్‌నగర్ దాటిన అనంతరం సూచించిన ప్రదేశంలో వాహనాలు నిలిపివేయాలని సూచించారు. సభ సందర్భంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, ముందుగా కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలను నిలిపివేయాలని, పోలీసులు ఇచ్చే సూచనలకు సహకరించాలని ఏసీపీ సదానందం విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో సభ ప్రశాంతంగా, విజయవంతంగా సాగుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

# జడ్చర్ల అభివృద్ధికి పాటుపడదాం

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి - సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బాదేపల్లి పిఏసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్**

**జడ్చర్ల, డిసెంబర్ 2 (జనంసాక్షి):** పాత, కొత్త తేడా లేకుండా అందరం కలిసి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బాదేపల్లి పిఏసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు హైదరాబాదులో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పాలెం సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ లో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి కోసం ముందు వచ్చే వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని, భూ కబ్జాదా రులు, రౌడీలు దూరంగా ఉండాలని హితవు పలికారు. జడ్చర్లకు బైపాస్ రోడ్డు సాధించి, జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా, కొల్లూరు మండలం గా మార్చడమే లక్ష్యమని, ప్రతి గ్రామం ప్రతి




తండాకు రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా, తెలంగాణలో నెంబర్ వన్ నియోజవర్గ వర్గంగా జడ్చర్లను తీర్చిదిద్దుతానని, పార్టీలో చేరే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యులుగా భావిస్తానని, అందరం కలిసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి జడ్చర్ల అభివృద్ధి యజ్ఞంలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల కు చెందిన జగన్ మోహన్ గౌడ్, గుండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీజేపీకి భారీ చేరికలు







**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:**
అక్కన్నపేట మండల కేంద్రంలో ఈరోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్‌కు చెందిన దాసరి కృష్ణ, జంగంపల్లి రాంబాబు, బండి నవీన్, జంగంపల్లి శివ, మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరిమల రాజు బీజేపీలో చేరారు. దేశ భవిష్యత్తు కోసం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపడుతున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కృషి తమను ఆకట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాకంటీ శ్రీశైలం, నూనావత్ మోహన్ నాయక్, గూగులోతు తిరుపతి నాయక్, తీగల చంద్రం, సలేంద్ర తిరుపతి, బత్తిని జీవను, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఇటుకల రాజశేఖర్, జన్నారపు విష్ణు, జంగపల్లి యాదగిరి, మిట్టపల్లి కుమార్, జిల్లా కనుకయ్య, దూలం మల్లేశం, మిట్టపల్లి సత్యనారాయణ, తంగళ్ళపల్లి రాహుల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మెరుగైన దిగుబడికై "కంది" రైతులకు అవగాహన

**న్యాల్ కల్, డిసెంబర్ 02, (జనం సాక్షి) :**
సస్యరక్షణ చర్యలతో మెరుగైన దిగుబడి సాధించేందుకు "కందిపంట" సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ లు మంగళవారం మండలంలోని రామతీర్థం గ్రామంలో సాగుచేసిన కంది పంటను పరిశీలించారు. కంది, శనగ, తదితర పంటల సాగు పై చేపట్టనున్న సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, వ్యవసాయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈవో



**వెల్దుర్తి డిసెంబర్ 2 జనం సాక్షి**
ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జెడ్పిసిఓ ఎల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించి నామినేషన్ల ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే నామినేషన్ వేసే అభ్యర్థులు అన్ని సరైన పత్రాలతో నామినేషన్ వేయాలని సూచించారు. నామినేషన్ వేసేటప్పుడు ఒకేసారి కాకుండా సమన్వయంతో నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేయా లని ఆయన తెలిపారు. సీఈఓ ఎల్లయ్యతో పాటు ఎంపీడీవో ఉమాదేవి తహసిల్దార్ శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసోచ్చిన కొత్త లిక్కర్ కిక్కు షాపులకు

# కొత్తవారికి ఎన్నికల లక్కీ(కి)క్కు'




**కృష్ణ, డిసెంబర్ 2 (జనం సాక్షి):**
పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వ్యాపారుల్లో ఫుల్ జోష్.... సంక్రాంతి వరకు డబల్ ధమాకా కొత్త లిక్కర్ షాపులకు స్థానిక ఎన్నికల కిక్కు కలిసోచ్చింది నూతన మద్యం పాలసీ సోమవారం నుండి అమలులోకి వచ్చింది, కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ టై రోడ్, లో నూతన శ్రీ గురు రాఘవేంద్ర వైన్స్, కొత్త మద్యం దుకాణాలు దక్కించుకున్న యాజమాని నిడుగుర్తి రామకృష్ణ, వ్యాపారులు అద్దాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు. కొత్త మద్యం పాలసీ అమలులో ఉండాలని ఉంది ఎన్నికలవేళ మద్యం షాపులకు ఎన్నికలకు కలిసి వచ్చింది. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలంటే పోటీ దారులకు మద్యమె , స్థలం కానుంది అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మద్యం పంపిణీ జరగనుంది, ఎన్నికల్లో ఎక్కువ మద్యం సేల్ అయ్యే బ్రాండ్ ని ఎక్కువగా దిగుమతి చేసుకోవాలని వ్యాపారాలు భావిస్తున్నారు. ఈనెల 17 వరకు సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థులు విందులు ఇస్తుంటారు. ఎన్నికలయ్యాక వారం పాటు దావత్ లు, నడుస్తాయి.ఆ తర్వాత డిసెంబర్ 31 నూతన సంవత్సరలు వేడుక సందర్భంగా అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి, జనవరిలో సంక్రాంతి వరకు మద్యం విక్రయాలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉండటంతో, కొత్త మద్యం వ్యాపారాలకు ఇది "డబల్ ధమాకా" కానుంది ఈనెల రోజుల్లోనే అభ్యర్థుల విక్రయాలు జరుగుతున్నాయి. మొత్తానికి కొత్త లిక్కర్ వ్యాపారులకు కలిసొచ్చిందనే చెప్పొచ్చు.



## హుస్నాబాద్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన

**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:**
హుస్నాబాద్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కాలనీలో వీధిదీపాలు లేకపోవడం, డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండడం, పారిశుద్ధ్యం లేకపోవడంతో కాలనీ వాసులు మురుగునీటి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణానికి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కాలనీ నుండి రాత్రి వేళల్లో బయటకు రావడం కూడా చీకటి కారణంగా భయంకర స్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇక పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణ పనులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, లబ్ధిదారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించలేదని బీఆర్ఎస్ పార్టీ విమర్శించింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నప్పటికీ పెండింగ్ పనులు పూర్తి చేయించలేకపోతున్నారని ఆరోపించారు. పేదలకు ఇళ్లు కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్‌రూమ్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా రద్దు చేసిందని, పెండింగ్ నిర్మాణం కూడా పూర్తి చేయలేని స్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. పరిస్థితి తీరక చివరకు లబ్ధిదారులే తమ సొంత డబ్బులతో పనులు పూర్తిచేసుకుని గృహాల్లో నివసించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ఉన్న నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజలను పట్టించుకోకపోతే తగిన సమయంలో ప్రజల నుంచే తీర్పు వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, పార్టీ యూత్ విభాగ పట్టణ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, నాయకులు జెరిపోతుల లక్ష్మణ్, సునీత మరియు డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈఓ

**న్యాల్ కల్, డిసెంబర్ 02, (జనం సాక్షి) :** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా.. జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలను పరిశీలించారు. మంగళవారం మండల ఎన్నికల అధికారిణి, ఎంపీడీఓ ఇఫత్, ఎంపీఓ సౌజన్యలతో కలిసి న్యాల్ కల్, మిర్జాపూర్ (బి) నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, అవసరమైన సౌకర్యాలు, భద్రత, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా, కట్టుదిట్టంగా జరిగేలా దృష్టి సారించాలని మండల ఎన్నికల అధికారిణికి సూచించారు.



# విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టు పెడితే చర్యలు

**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**




**టేక్మాల్, డిసెంబర్ 2 (జనం సాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఓటరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు సూచించారు.ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన శాబాద్ తాండ, సిపిం తాండ, ఎలుపేట్, ఎల్కుగొండ, కమ్మరి కత్త, సూరంపల్లి, గ్రామాలకు చెందిన ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ గ్రామాల్లో ఎలాంటి విభేదాలు, వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయని, గ్రామంలో ప్రతిరోజూ ఒకరినొకరు చూసుకుంటూ జీవించాల్సి ఉంటుందని, అందువల్ల ప్రజలు ఐక్యతను పాటించాలని సూచించారు.

ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో గొడవల కు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను ఇప్పటికే మూసి వేయించామని, ఎవరైనా దొంగ చాటుగా అమ్ముతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో నగదు, మద్యం, ఇతర ఉచిత పంపిణీలపై కట్టుదిట్టమైన నిఘా పెట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టి మద్యం, నగదు లేదా ఉచితాలు పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉందని ఎస్పీ హెచ్చరించారు. యువత అనవసర గొడవలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కోకూడదని, ఒక కేసు నమోదైనా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఓటరు క్యూ లైన్‌ను కచ్చితంగా పాటించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి,టేక్మాల్ ఎస్సై, అరవింద్ కుమార్, ఎస్పి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, మెదక్ రూరల్ సీఐ జర్జ్, పాపన్నపేట ఎసై శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలుపాలంటూ అఖిలపక్ష డిమాండ్



**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:** హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సభలో హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో ఎప్పుడు కలుపుతారో స్పష్టత ఇవ్వాలని అఖిలపక్ష నేతలు కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల సందర్భంగా అంబేద్కర్ సాక్షిగా, కాంగ్రెస్ నాయకులుఇప్పుడు ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవారుఅధికారంలోకి వచ్చిన వెంటనే హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాతో కలుపుతామని హామీ ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిందని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన రెండు సంవత్సరాల సందర్భంగా జరుగుతున్న ప్రజా ఉత్సవాలలో భాగంగా జరుగనున్న బహిరంగ సభలోనే దీనిపై తక్షణ నిర్ణయం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపినపుడు అన్ని పార్టీల నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు, అమర నిరాహార దీక్షలు జరిగినట్లు గుర్తుచేస్తూ, అవసరమైతే అలాంటి ఉద్యమాలు మళ్లీ పునరావృతం అవుతాయని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు.

# ఎన్నికల సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తి

**- 20 శాతం అదనపు సిబ్బంది అందుబాటులో - కలెక్టర్ సమక్షంలో జీపీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్**
**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 2 (జనంసాక్షి):** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి, రెండో విడతలో నిర్వహించే 13 మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి సంబంధించి మొదటి,రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, పర్యవేక్షణలో ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ర్యాడమైజేష న్ ప్రక్రియ చేపట్టారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాకు సంబంధించిన ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మొదటి, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన 6 మండలాల్లోని 1326 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే 3502 మంది పిఓ, ఓపిఓ సిబ్బందిని 7 మండలాల్లో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొత్తం 1412 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 4106 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధి కారి తెలిపారు. 1412 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ ఐ సి సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. పిఓలు, ఓపిఓలు, ఉన్నారని తెలిపారు. మొదటి విడతలో జరిగే ఎన్నికలకు 1326 పోలింగ్ కేంద్రాలు, రెండో విడతలో జరిగే ఎన్నికలకు 1412 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్, ఓపిఓలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించామని తెలిపారు. ప్రతి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎన్నికలకు 20శాతం అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని, సిబ్బందికి ఎన్నికల నిబంధనలపై పూర్తి స్థాయిలో శిక్షణలో అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈసందర్భంగా తెలిపారు.



## కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచులంతా గెలవాలి

**సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**

**జహీరాబాద్, డిసెంబర్ 02( జనం సాక్షి)** జహీరాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ భారీ మెజార్టీతో గెలవాలని రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం జహీరాబాద్ మండలం కొత్తూరు బి గ్రామంలో నామినేషన్ల నిమిత్తం ఏర్పాటు చేసిన క్లస్టర్ను ఆయన సందర్శించారు. అనంతరం దిడికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జగదేవికి, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బస్వాపూర్ సుజాత కు, మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరూ గెలిచి రావాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీ నర్సింహారెడ్డి ఎస్సీ సెల్ స్టేట్ వైస్ చైర్మన్ కె భీమయ్య యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి నాగిరెడ్డి,కొత్తూరు మాజీ సర్పంచ్ జగదీశ్వర్,నాయకులు ధర్మేందర్ , ప్రతాప్ రెడ్డి,మల్లికార్జున్ గ్రామ అధ్యక్షులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**జహీరాబాద్, డిసెంబర్ 02 (జనం సాక్షి)** న్యాల్కల్ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. వీరందరూ న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజి సర్పంచ్ హనీఫ్ ఆధ్వర్యంలో సుశీలమ్మ, శాందాస్ మెలిగే,వినోద్ మెలిగే 30 మంది చేరారు. వీరందరికి శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గులాబీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను నమ్మలేక ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించి పార్టీ పటిష్టత కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్స రాలలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను గెలిపించుకొని కేసీఆర్‌కి అండగా నిలబడాలని ప్రతి ఒక్క కార్యకర్తను కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రవి కుమార్, సంజీవ్, నాయకులు కైరాత్ పటేల్, అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ఏర్పాట్లపై సమీక్ష

**హుస్నాబాద్ డిసెంబర్ 2 జనం సాక్షి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వరాలయంలో మహాశివునికి ప్రత్యేక పూజలు, అనంతరం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. తరువాత రేపు హుస్నాబాద్‌లో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభ ప్రాంగణంలో స్టేజ్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే పార్కింగ్ ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వచ్చే, వెళ్లే వాహనాలకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆదేశించారు. పట్టణం మొత్తం పార్టీ జెండాలతో అలంకరించాలని పార్టీ నేతలకు సూచించారు.

# ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**





**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 2 (జనం సాక్షి)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా నిష్పాక్షికంగా, చట్టబద్ధంగా జరిగేందుకు ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఫేస్ 2 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. అధికారులు సూచనల పుస్తకంపై పూర్తి అవగాహన కలిగి ఉండి, నియమాలను పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు,భద్రత, వెబ్‌కాస్టింగ్,సౌకర్యాలపై అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడంతో పాటు,పోలింగ్‌కు ముందురోజు రిటర్నింగ్ అధికారులు అన్ని ఎన్నికల సామగ్రిని ప్రెసిడింగ్ అధికారులకు సక్రమంగా అందించేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధమని, భద్రత,ఓటర్ల సదుపాయాలు సక్రమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఫేజ్-2 అధికారులు పోస్టల్ బ్యాలెట్‌ను దరఖాస్తు చేసుకోవాలని,వారికి 10వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మండల ప్రధాన కార్యాలయ స్థాయి సౌకర్య కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. సంబంధిత ఎంపీడీఓ ఆయా గ్రామ పంచాయతీలకు పోస్టల్ బ్యాలెట్‌లను పంపిస్తారని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1:00 గంటకు ముగుస్తుందని, ఆ సమయానికి ముందు క్యూలో నిల్చుని ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించాలని ఆయన ఆదేశించారు.
పోలింగ్ సమయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు, ఎంపీడీఓలకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ప్రెసిడింగ్ అధికారి బ్యాలెట్ బాక్స్‌ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, సంబంధిత పత్రాలతో రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారులు వీటిని ప్రతి వార్డు వారీగా భద్రపరచాలని ఆదేశించారు. కౌంటింగ్ అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ పేపర్లను నియమావళి ప్రకారం లెక్కించాలని పేర్కొన్నారు. తర్వాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పత్రాలను పోలింగ్ స్టేషన్ వారీగా, ప్రతి అభ్యర్థికి వచ్చిన బ్యాలెట్‌లను 25 పత్రాల బండిల్స్‌గా వేరు చేసి లెక్కించాలని, చెల్లని పత్రాలను స్పష్టంగా గుర్తించి ఆర్.ఓ వద్ద ఉంచాలని తెలిపారు. అన్ని వార్డుల లెక్కలు పూర్తయ్యాక సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను అభ్యర్థుల వారీగా లెక్కించాలని అన్నారు. సమాన ఓట్లు వచ్చినప్పుడు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా విజేతను నిర్ణయించాలన్నారు. అన్ని ఫలితాలను టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్పంచ్,వార్డ్ మెంబర్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజే,ఫార్మ్-I నోటీసుతో సమావేశం ఏర్పాటు చేసి ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికలను పూర్తిగా నిష్పాక్షికంగా, శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ పీపీటీ ఆధారంగా సమగ్రంగా శిక్షణ అందించారు. అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిపిఓ శ్రీకాంత్, ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి రమేష్ బాబు, మాస్టర్ ట్రైనర్స్,రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ

**మెదక్, డిసెంబర్ 2 (జనం సాక్షి):**
సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఈ నెల 3వ తేదీ బుధవారం నుంచి డిసెంబర్ 5 న శుక్రవారం సా. 5 గం. వరకు నామినేషన్ లు స్వీకరిస్తామని కొల్చారం ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా తెలిపారు. 6 న శనివారం నామినేషన్ పత్రాల పరిశీలన జరిపి అభ్యర్థుల జాబితాను అదే రోజు సా. 5 గం తర్వాత ప్రకటిస్తామని అన్నారు. అభ్యర్థుల పై ఫిర్యాదు చేయడానికి 8 న సోమవారం సా. ఐదు గంటల వరకు, నామినేషన్ విత్ డ్రా (వాపసు) తీసుకోవడానికి 9 న మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని వివరించారు. పోటీలో నిలిచిన అభ్యర్థుల చివరి జాబితాను 9 న మంగళవారం 3 గంటల అనంతరం వెలువరిస్తామని అన్నారు. పోలింగ్ 17 బుధవారం నాడు ఉ. 7 గం నుంచి మధ్యాహ్నం 1 గం వరకు నిర్వహించి, ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గం నుంచి మొదలు పెట్టి ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా 21 గ్రామ



పంచాయతీలు, 192 వార్డులకు గాను 14,249 మహిళా ఓటర్లు ఉండగా పురుషులు 13,037 ఓటర్లు ఉన్నారని, మొత్తం మీద మండల వ్యాప్తంగా 27,287 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంకు లో లేదా పోస్ట్ ఆఫీస్ లో నూతన ఖాత తెరవాలని, ఎన్నికల లావా దేవీలు అదే ఖాతా గుండా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల అనంతరం అభ్యర్థి చేసిన ఖర్చుల వివరాలను సమర్పించాలని, లేకపోతే ఎన్నికల్లో గెలుపొందినా వారి ఎన్నిక చెల్లదని, అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల శాఖ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల పై పరిమితిని విధించిందని, ఐదు వేల లోపు జనాభా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డు సభ్యుడి అభ్యర్థి 30 వేలు, వేలు దాటితే సర్పంచ్ 2.5 లక్షలు, వార్డు సభ్యుడు 50 వేలకు మించి ఖర్చు చేయకూడ దని అన్నారు.

**నామినేషన్ల దాఖలుకు 6 కౌంటర్లు:**
ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఇబ్బందులు, అవాంతరాలు కలగకుండా క్లస్టర్ వారీగా 6కౌంటర్లను, ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒకటవ కౌంటర్ లో పోతంశెట్టిపల్లి, తుక్కాపూర్, వసురం తండా, సీతారాం తండా, రెండవ కౌంటర్ లో ఎనగండ్ల, చిన్న ఘనపూర్, ఏటిగడ్డ మాందాపూర్, మూడవ కౌంటర్ లో అప్పాజీపల్లి , కోనాపూర్, రాంపూర్, కిష్టాపూర్ నాల్గవ కౌంటర్ లో కొల్చారం, వారి నామినేషన్ పత్రాలను స్వీక రిస్తామని తెలిపారు. నామినేషన్ నింపడం లో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు, ఇబ్బందులు ఉంటే సిబ్బందితో నివృత్తి చేసు కోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు శాంతి యుతంగా, సజావుగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా కోరారు.



# మల్దకల్ సందర్శించిన హంపి పీఠాధిపతి

**మల్దకల్ డిసెంబర్ 2 (జనంసాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్ణాటకలోని హంపి పీఠాధిపతులు విరూపాక్షి విద్యారణ్య భారతి స్వామి మంగళవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆ భగవంతుడు ఏరూపంలో ఉన్న భక్తులను అనుగ్రహిస్తారని తెలిపారు. ఇందుకు తగిన రెండు దృష్ట్యాంతాలను స్వామివారు భక్తులకు వివరించారు. అనంతరం స్వామీజీని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు. స్వామీజీకి అర్చకులు మధుసూదనా చారి, రమేష్ ఆచారితో పాటు ఆలయ చైర్మన్,ఈవో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, కర్ణంచంద్రశేఖర రావు, బాబురావు, మధుసూదన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగ రాజు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిశిల క్షేత్రంలో హనుమద్ వ్రతం



**మల్దకల్ డిసెంబర్ 2 (జనంసాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం హనుమద్ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ తిమ్మప్ప స్వామికి ఆలయఅర్చకులు మధుసూదనాచార్యులు, రమేష్ చారిప్రత్యేక పూజల చేసి అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పంచామృతాభిషేకం పూజలు తోర పూజ నిర్వహించారు. రాత్రి శ్రీ స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సేవకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం అన్నదానం చేపట్టారు. ఆలయ వాల్మీకి అర్చకులు,ప్రధాన అర్చకుల సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డిపూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి చారికి సన్మానం

**రేగోడ్,డిసెంబర్02(జనంసాక్షి):**
మండల కేంద్రమైన రేగోడ్ గ్రామానికి చెందిన చారి అయ్యప్ప స్వామి మాలదారన నిర్వహించి అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు పాద యాత్రగా 36 రోజులపాటు నియమనిష్టతో వెళ్ళి తిరిగి రేగోడుకి చేరడం జరిగిం దని చారి స్వామి తెలిపారు. 36 రోజులపాటు పాదయాత్ర చేసి తిరిగి వచ్చిన అయ్యప్ప స్వామి చారికి మంగళవారం రేగోడ్ లోని వీర హనుమాన్ మందిరం వద్ద సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు విట్టల్ రావు స్వామి, మల్లప్ప, శివకుమార్,బిజెపి నాయకులు అవుసలి నర్సింలు, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

**నారాయణపేట డిసెంబర్ 2(జనం సాక్షి):** పార్లమెంట్‌లో టెట్ సవరణ బిల్లు పెట్టాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను పాలమూరు ఎంపి డికే అరుణ కోరడం పట్ల నారాయణపేట జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. 1 నుండి 8వ తరగతి వరకు గల ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబు లిటీ టెస్ట్ (టెట్) వారి నియామకంతో సంబంధం లేకుండా సుప్రీంకోర్టు తప్పని సరిగా పేర్కొంది. ఈ యొక్క నిబంధన వల్ల దేశంలో,రాష్ట్ర వ్యాప్తంగా అనేక మందిలో గందరగోళ పరిస్తితి నెలకొందన్నారు. 2009 విద్యా హక్కు చట్టాన్ని సవరించేందుకు సవరణ బిల్లును తీసుకురావాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎంపి డికె అరుణమ్మ కోరడం హర్శదాయకం అన్నారు. అందుకుగాను బిజెపి నారాయణపేట జిల్లా శాఖ పక్షాన ఎంపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి




నివేదిక సమర్పించనుంది. మల్లె చెట్టు నుండి ఎల్లమ్మ చెరువు వరకు రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. హైవే డివైడర్లపై సెంట్రల్ లైటింగ్ పనులను వేగవంతం చేయాలని, డివైడర్లపై మొక్కలు నాటాలని, జంక్షన్‌ల వద్ద విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెహ్రూ విగ్రహం వద్ద ఎత్తు పెంచి కొత్త విగ్రహంతో సుం దరీకరణ చేయాలని సూచించారు. పట్ట ణంలో చిల్డ్రన్స్ పార్క్‌ను ఆధునిక గేమ్స్‌తో అభివృద్ధి చేయాలని, ఖాళీ ప్రదేశాల్లో పూల మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. భారీ వర్షాలు కురిసినా పట్టణం ముంపుకు గురికాకుండా అధి కారులు చేసిన చర్యలను మంత్రి అభినందిం చారు. స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, పల్లె చెరువు బ్యూటిఫికేషన్‌తో వాకింగ్ ట్రాక్ నిర్మించి అలంకరణ మొక్కలు నాటాలని సూచించారు. త్వరలోనే హుస్నాబాద్ మున్సి పాలిటీకి రింగ్ రోడ్ మంజూరు అవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సింగారం సర్పంచ్ అభ్యర్థిగా నాగిరెడ్డి నామినేషన్

**నారాయణపేట డిసెంబర్ 2(జనం సాక్షి):** నారా యణపేట మండలం సింగారం గ్రామ పంచాయతీ మద్దతు దారులతో కలిసి వచ్చి మాజీ సర్పంచ్ కొత్త కాపు నాగిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు. తనను గెలిపిస్తే అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. మాజీ సర్పంచ్ భర్త కే.శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల మహాధర్నా విజయవంతం చేయండి

## జర్నలిస్టులపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి సరికాదు

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02(జనం సాక్షి ):** టెమా( తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ) పాలమూరు జిల్లా కన్వీనర్- అహ్మద్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి %ఖఔజీ(×జీఖ%) ఆధ్వర్యంలో ఈ నెల 3 న (నేడు ) హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని %ఒజుహీూ% పాలమూరు జిల్లా కన్వీనర్ అహ్మద్ పాష పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రిడేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని , హెల్త్ కార్డుల అంశం అసలే మరిచిపోయిందన్నారు . అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులను జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు . జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి , మంత్రులకు ,వినతిపత్రాలిచ్చినా ఫలితం లేకుండా పోయిందని , అందుకే పోరాటంతోనే హక్కులు సాధించుకునేందుకు రాష్ట్ర నాయకత్వం మహాధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద చేపడుతున్న మహా ధర్నా కు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.



## ఘనపూర్ సర్పంచ్ అభ్యర్థిగా సబ్బని వెంకటేష్ నామినేషన్



**తూప్రాన్, డిసెంబర్ 2 :(జనం సాక్షి):** తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి యువ నాయకుడు సబ్బని వెంకటేష్ మంగళవారం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వద్ద సమర్పించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సబ్బని వెంకటేష్ తో పాటు మాజీ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, సబ్బని సుమంత్ తోపాటు గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్బనీ వెంకటేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌గా పనిచేసిన తాను రాజకీయంగా మంచి అనుభవం కలిగి ఉండటంతో పాటు గతంలో తన భార్య సబ్బని పద్మ సర్పంచ్‌గా అనేక అభివృద్ధి పనులు చేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారని తెలిపారు. గ్రామ ప్రజలతో నిబద్ధతతో పని చేస్తూ ఎల్లప్పుడూ అందరి కోసం అందుబాటులో ఉంటానని గుర్తుచేశారు. గ్రామ ప్రజల నోట్లో నాలుకలా ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే నాయకత్వం తనదేనని ప్రజలు విశ్వసించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఘనపూర్ గ్రామాన్ని పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి పరిచి నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల ప్రజలు నాకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను అని సబ్బని వెంకటేష్ పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేష్ యాదవ్, సబ్బని సుమంత్ తోపాటు నాయకులు, గ్రామస్తులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సబ్బని వెంకటేష్ కు తమ మద్ద తును తెలియజేశారు.

# నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

## - ఎంపీడీఓ విజయలక్ష్మి

**కృష్ణ, డిసెంబర్ 2 (జనం సాక్షి):** కృష్ణ మండలోని 13 గ్రామ పంచాయతీలకు ఈ నెల 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు మండలంలోని నాలుగు క్లస్టర్‌గా విభజించినట్లు తెలిపారు. కృష్ణ క్లస్టర్ పరిధిలోకి, హిందూపూర్, గురుజల్, కుసు మూర్తి తంగిడి, కున్సి క్లస్టర్ పరిధిలోకి, ఐనాపూర్, చేగుంట, ఆలంపల్లి, ఖాన్ దొడ్డి, గుడెబల్లూరు క్లస్టర్ పరిధిలో గుడేబల్లూర్, ముడుమాల్, క్లస్టర్ పరిధిలోకి మురహరి దొడ్డి, గ్రామాలు వస్తాయని ఆయా గ్రామాలకు సంబంధించిన నామినేషన్ లో క్లస్టర్ పరిధిలో స్వీకరించడం జరుగుతుందని అన్నా రు. నేటి నుంచి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభ మవుతుందని 13 గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానాలకు, 120 వార్డు, సభ్యులు స్థానాలకు నామినేషన్ స్వీకరించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు.



# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

## ఎస్పి డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 2(జనం సాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయ ణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ డిసెంబర్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను,మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకోవాలని అనుమతులు తీసుకోవాలని ఎస్పి సూచించారు.

# సురక్ష డిజిటల్ జీవితానికి అవగాహనే ప్రధాన ఆయుధం



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 2 (జనం సాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు సైబర్ మోసాల నిరోధకం కోసం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ను మంగళవారము రాష్ట్ర డి.జి.పి. బి.శివదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగముగా జిల్లా స్థాయిలో ప్రజలకు భద్రతాయుత డిజిటల్ వాతావరణం కల్పించడంపై పర్యవేక్షిస్తూ, దృష్టి సారించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరిగిన యుగంలో సైబర్ మోసాలు, ఓటిపి దొంగతనాలు, సోషల్ మీడియా హ్యాకింగ్, బ్యాంకు ఫిషింగ్,ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు వంటి సమస్యలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత అత్యంత ముఖ్యమైందని ఎస్పీ పేర్కొన్నారు. సురక్షిత డిజిటల్ జీవితానికి అవగాహనే ప్రధాన ఆయుధం, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి, అంధ విశ్వాసంతో ఏ లింక్స్, ఓటిపిలు, వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు పాఠశాలలు, కళాశాలలు, రూరల్ ప్రాంతాల్లో డిజిటల్ సేఫ్టీ ప్రచారం, సైబర్ అవగాహన శిబిరాలు కొనసాగనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియా ద్వారా భద్రతా సందేశాలు,సైబర్ ఫ్రాడ్‌ను గుర్తించే సరళమైన పద్ధతులపై సైబర్ క్లబ్స్ ఏర్పాటు,వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధం. 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' ద్వారా ప్రతి ఇంటికి సైబర్ సురక్షితమైన సందేశం చేరాలి అని ఎస్పీ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే.శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ సుకుర్, ఏ.హెచ్.టి.యు ఎస్ఐ కేశవరావు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే చలో కమిషనరేట్ మహాధర్నా

**- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం**

**- టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**

శ్రీరంగాపూర్ డిసెంబర్ 2 (జనం సాక్షి)
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం విఫలమైం దని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తారని అనుకున్నప్పటికీ గత రెండేళ్లుగా జాప్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేడు రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం కమిషనర్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందనీ, హెల్త్ కార్డులకు దిక్కులేదు. ఇక ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షలా మరాయని చెప్పారు. వృత్తీ కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలనీ, సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సాచివేత ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న, ఉదయం 10 గంటలకు మాసాబ్



ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించి మన ధర్మాగ్రహాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలనీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. మహాధర్నాలో జర్నలిస్టులోజర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాధవరావు బి.రాజు, జాతీయ కౌన్సిల్ నెంబర్ ప్రశాంత్ రాష్ట్ర హౌసింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి మన్యం, జిల్లా ఉపాధ్యక్షులు నా కొండ యాదవ్, కమల్ రెహమాన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా నాయకులు పికిలి రాము, రవికాంత్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ ఆంజనేయులు నాయకులు విష్ణు, సురేష్,ఫారుక్ పటేల్, దాచ హరీష్ కుమార్, మహేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం అభివృద్ధి చేసే నాయకుడు కావాలి

**సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**

**గద్వాల టౌన్ డిసెంబర్2 జనంసాక్షి**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని అలాంటి వారిని ఎన్నుకోవడం వల్ల గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుంది అని అన్నారు. పోటీ చేసినా వారిలో ఎవరైతే గ్రామ అభివృద్ధి కొరకు కృషి చెయ్యగలరని భావిస్తారో వారిని ఎన్నుకోవాలని అన్నారు. గ్రామంలో ప్రజలు నాయకుడు చుట్టూ తిరగడం మానేసి నాయకుడే ప్రజా సమస్యలను దగ్గర ఉండి తీర్చే రోజులు రావాలని అటువంటి మార్పు కోరే సమాజం మనకు కావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బిఆర్ఎస్‌లో చేరిక

**వెల్దండ డిసెంబర్ 2 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిలి తిరుపతయ్య మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనను బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎన్నం చంద్రమోహన్ రెడ్డి, కానుగుల జోగయ్యలు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చంద్రమోహన్ రెడ్డి, కానుగుల జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శేఖర్, జంగిలి ప్రవీణ్, పెద్దయ్య, బాదేపల్లి గోపాల్, గణేష్, జోగు రవికుమార్, కర్ణ కంటి వెంకటయ్య, తుంగ శ్రీను, యువ నాయకులు జంగిలి ఆనంద్ పాల్గొన్నారు.

## నేడే మూడో విడత నామినేషన్ స్వీకరణ



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 3 (జనం సాక్షి) :**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీ లకు జరగనున్న ఎన్నికల నామినేషన్ తేదీ 03 .12.2025 నుండి 05 .12. 2025 సాయంకాలం 5 గంటల వరకు సర్పంచులు , వార్డు మెంబర్లు, నామినేషన్ పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరిం చడానికి ఐదు క్లస్టర్లుగా నిర్వహించారు. వెంకటాపూర్ నందు నాగసానిపల్లె, జానంపేట. కంబాలాపూర్ నందు సేరుపల్లి, శ్రీరంగాపూర్ తాటిపాముల నగరాల 5 క్లస్టర్లను నామి నేషన్లు స్వీకరించడం జరుగుతుంది, తేదీ06. 12. 2025 తేదీ నామినేషన్లు పరిశీలన ఆపిల్ చేసుకొనుటకు చివరి తేదీ 7.12. 2025, ఆపిల్ పై నిర్ణయము 8 .12.2025 రోజున, నామినేషన్ ఉపసంహరణ 9. 12 .2025 రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు తుది పోటీ అభ్యర్థుల జాబితాను 9. 12. 2025 మంగళవారం మధ్యాహ్నం 3:00 తర్వాత ప్రకటించడం జరుగుతుందని మరియు ఓటింగ్ 17.12 2025 బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ అదేరోజు రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ఫలితాలు పూర్తి అయినా వెంటనే సర్పంచు ను ప్రకటించిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించి ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని ఒకవేళ అదేరోజు ఉపసర్పంచ్ ఫలితం ప్రకటించకపోతే తర్వాత పని దినము రోజున నిర్వహించడం జరుగుతుందని మండల తాసిల్దార్ రాజు మండల ఎంపీడీవో రవి నారాయణ తెలియజేశారు.

## డీసీసీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న సంజీవ్ మదిరాజ్



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02(జానం సాక్షి):** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ చేతులమీదుగా సంజీవ్ ముదిరాజ్ నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

## మోసపూరిత ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దు

**- మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, డిసెంబర్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది అంటూ చేస్తున్న మోసపూరిత ఫోన్ కాల్స్ కు ఎవరు స్పందించరాదని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ మున్సిపాలిటీ శానిటేషన్ విభాగం అంటూ సెల్ నెంబర్లు: 8332067220, 8977316221 ద్వారా వస్తున్న మోసపూరిత ఫోన్ కాల్స్ కు ఎవరు స్పందించవద్దని, ఈ నెంబర్ల ద్వారా ఫోన్ చేసి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని, అందుకు డబ్బులు పంపించాలని అడిగితే చెల్లించకూడదని, మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు, ప్రజలు అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాపార లైసెన్స్ సు దరఖాస్తు చేయాలనుకునేవారు నేరుగా సిడిఎంఏ తెలంగాణ వెబ్ సైట్ ద్వారా, లేదా మున్సిపల్ కార్యాలయం శానిటేషన్ విభాగంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు సంబంధించి సలహాలు, సందేహాల కోసం కార్యాలయ శానిటరీ ఇన్స్పెక్టర్ o91628113925 వార్డు ఆఫీసర్ o919010894108 సంప్రదించాలన్నారు.

## నేత్రావతి ప్రచారం షురూ..

మల్దకల్ డిసెంబర్ 2 (జనంసాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి నేత్రావతి తరఫున సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై. రాంచంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంగళవారం నామినేషన్ల చివరి రోజు రామచంద్రారెడ్డి తమ మద్దతు దారులుతరఫున ఐదు మంది వార్డు సభ్యులను నామినేషన్ వేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టి గ్రామాభివృద్ధి కోసం పనిచేసే వారిని గెలిపించాలని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసే నాయకురాలు నేత్రావతిఅని ఆయన అన్నారు. కొత్త కాలనీలోని ప్రచారం చేపట్టి ప్రజలను కలుస్తూ తమకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి కోరారు. డ్రైనేజీలు, మురికి కాలువలు, సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాలకు అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయడం జరుగుతుందన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి మాతృమూర్తి ఆకస్మిక మరణం

- పరామర్శించిన మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డి

ఉర్కొండ డిసెంబర్ 2, (జనం సాక్షి)



మండలంలోని మాదారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థి మల్లేష్ మాతృమూర్తి మాసమ్మ మంగళవారం ఆకస్మికంగా మరణించారు. ఈ విషయాన్ని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి మన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ డిసెంబర్ 2 (జనంసాక్షి) :** పేద విద్యార్థుల చదువుకు తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థికి ఆయన సొంత నగదు తో ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని, ఆసక్తి ఉంటే ఏ శక్తి మనలను ఆపలేదని, నిరంతరం కృషి పట్టుదలతో ఎంతటి విజయాన్నైనా సాధిం చవచ్చని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథంతో గ్రామీణ ప్రాం తంలోని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.



# నేత్రపర్వం... ధ్వజారోహణం

- ధ్వజారోహణంతో పడమటి
- ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**మక్తల్, డిసెంబర్ 02 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని అయోధ్య నగర్ (బ్రాహ్మణ వీధి)లోని ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా నిర్వహించిన శోభాయాత్ర శోభయామానంగా సాగింది. అయోధ్య నగర్ నుంచి శివాజీ నగర్ ఆజాద్ నగర్, మెయిన్ రోడ్డు గుండా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు స్వామివారి శోభాయాత్ర బాజా భజంత్రీలు, భజనల మధ్య కొనసాగింది. అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త



పి.ప్రాణేశాచారి ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల మధ్య ధ్వజారోహణం గావించడంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కవిత, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు మాన్వి రామారావు, శ్యాంసుందర్ జోషి, విద్యాసాగర్,



యజ్ఞేష్ చారి, కరణం గోవిందరావు, హన్మేష్ చారి, అరవింద చారి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే



- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (జానం సాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను క్షేత్రస్థాయిలో సక్రమంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జడ్.పి. సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసినా, క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని ఆమె వివరించారు. కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు అధికారులు తప్పకుండా సమయానికి హాజరై, సంబంధిత గ్రామ పంచాయతీకి సంబంధించిన స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎలక్షన్ మెటీరియల్‌ను సక్రమంగా తనిఖీ చేసి, బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. ఏవైనా సీరియల్ నంబర్లు మిస్సైన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు.

ఎన్నికల రోజు పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక, ధృవపత్రాల జారీ వంటి కార్యక్రమాలు అన్నీ స్టేజ్-2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించటం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా, బాధ్యతతో వ్యవహరించాలని, అలాగే ప్రిసైడింగ్ అధికారి పుస్తకంలో ఉన్న అన్ని అంశాలను జాగ్రత్తగా చదివి, పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డిపిఓ నిఖిత, జిల్లా అసిస్టెంట్ నోడల్ అధికారులు బాలు యాదవ్ బైకని, దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, సాయిబాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

- అదనపు కలెక్టర్ గాంగ్వార్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 2(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా వద్ద స్కిల్ డెవలప్మెంట్ భవనంలో ఈ నెల 3న జిల్లా కలెక్టర్ పట్నాయక్ ఆదేశాలతో అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు అధిక సంఖ్య లో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 2(జనం సాక్షి):** పోస్టల్ బ్యాలెట్ శిక్షణను అధికారులు వినియోగించుకుని, పోస్టల్ బ్యాలెట్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం, లెక్కింపు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు నామినేషన్

**తూప్రాన్, డిసెంబర్ 2 (జనం సాక్షి):** తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి శ్రీమతి చుక్క హిమబిందు శ్రీశైలం ము నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వద్ద సమర్పించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికిచుక్క హిమబిందు శ్రీశైలంతో పాటు మండల బిజెపి అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పిట్ల పోచయ్య, మాజీ వార్డు సభ్యులు గ్రామంలోని పెద్దలు, యువకులు,



మహిళలు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు మాట్లాడుతూ, తమ కుటుంబం రాజకీయంగా మంచి అనుభవం కలిగి ఉండటంతో పాటు గ్రామ ప్రజలతో నిబద్ధతతో పని చేస్తూ ఎల్లప్పుడూ అందరి కోసం అందుబాటులో ఉంటానని గుర్తుచేశారు. తన భర్త చుక్క శ్రీశైలం ముదిరాజు గ్రామ ప్రజల నోట్లో నాలుకలా ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే నాయకత్వం అని ప్రజలు విశ్వసించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కిష్టాపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల ప్రజలు నాకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను అని చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్ల పోచయ్య, వార్డు సభ్యులు నాయకులు, గ్రామస్తులు, ప్రజలు అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు కు తమ మద్దతును తెలియజేశారు. కిష్టాపూర్ నుంచి తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయం లోని నామినేషన్ కేంద్రం వరకు సుమారు మూడు వందల మంది ఆటోల్లో, జీప్ లలో, కార్ల లో, బైక్ పై భారీ ర్యాలీ ఊరేగింపుగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి మద్దతు ప్రకటించడంతో హిమబిందు శ్రీశైలం ముదిరాజు మాట్లాడుతూ తన అభ్యర్థిత్వాన్ని బలపరచి సంపూర్ణ మద్దతు తెలిపి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు

# ఎర్రవెల్లి తండా ప్రజలరిలే నిరాహార దీక్షలు



చారకొండ, డిసెంబర్ 2(జనంసాక్షి) గోకారం- ఎర్రవెల్లి - తండా ప్రజలను ముంపు నుంచి కాపాడాలని ఎర్రవెల్లి, ఎర్రవెల్లి తాండ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లి, తాండ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గిస్తే అన్ని రకాలుగా ఇబ్బంది తొలగిపోతాయని, ఎందుకు భిన్నంగా రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచి ఈ రెండు గ్రామాలను ముంపుకు గురవ్రుతున్న అధికారులు,నాయకులు, ప్రజా ప్రతినిధు లు నిర్లక్ష్యం వహించడం అర్థం కావడం లేదని వారన్నారు. నాడు కేవలం కాల్వ నిర్మిస్తున్నామని, అమాయకులైన ప్రజలను మభ్యపెట్టి సర్వేలను చేశారని వారు వాపోయారు. భూములు ముంపు నకు గురికావని రెండు గ్రామాల ప్రజలను మోసపూరిత ఫోర్జరీ సంతకాలు,బ్యాంక్ అకౌంట్ నెంబర్లు తీసుకొని మోసం చేశారని వారు ఆవేద వ్యక్తం చేశారు. నేడు రెండు గ్రామాలు ముంపుకు గురవుతున్న భూసేకరణ నోటిఫికేషన్‌తో బాధితు లను మరింత బాధకు గురవుతున్నారని వారు తెలిపారు. స్థానికంగా ఉన్నటువంటి నాయకులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం వల్లే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

# మూడో విడత నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**ఏడు మండలాల్లో 183 గ్రామపంచాయతీలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, డిసెంబర్ 2 (జనం సాక్షి): సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లాలో మూడో విడత నామినేషన్ ప్రక్రియ లో భాగంగా కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం సందర్శించారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు.. 07 మండలాలకు సంబంధించిన 183 గ్రామపంచాయతీలు, 15 28 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు.5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్టీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎస్సై మహమ్మద్ మోయుద్దిన్, రిటర్నింగ్ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణ కోసం రోడ్డు నిర్మించండి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**



**సంగారెడ్డి, డిసెంబర్ 02( జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా అమీనాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి గిరి ప్రదక్షణ కోసం రోడ్డు నిర్మించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ అన్నారు. మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు అనిల్ చారితో కలసి దేవాలయం ఈఓ, ఆలయ చైర్మన్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ... ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రఖ్యాత ప్రముఖ దేవాలయం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయమని ఇట్టి దేవాలయానికి మహాశివరాత్రి, కార్తీకమాసం, శ్రావణ మసాలాలో లక్షలాదిగా భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుంటారని వారు అన్నారు. ఇట్టి దేవాలయం స్థలం కబ్జాలకు గురి అవుతుందడంతో ఆలయానికి హాజరయ్యే లక్ష ల సంఖ్యల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాలు కబ్జా కాకుండా ఉండడానికి శివాలయం ముందునుండి వెంకటేశ్వరా ఆలయంకిందుగా పద్మశాలి భవనం నుండి గోశాల, శివానంద ఆశ్రమంముందునుండి శివాలయం వరకు గిరి ప్రదక్షణ రోడ్డు నిర్మిస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుందని వారు తెలిపారు. తక్షణమే గిరి ప్రదక్షణ రోడ్డుప్రారంభించాలని కోరారు. ఆలయ ఈవో, చైర్మన్ స్పందించి అతి త్వరలో గిరి ప్రదర్శన రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగరెడ్డి, కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు రమేష్ రెడ్డి, శ్రావణ్, ఉపాధక్షులు రమాదేవి, మహిళామోర్చ ప్రధాన కార్యదర్శి తులసి సుమంత్, బంటు ప్రవీణ్ ,పెద్ద వీరేష్, కిరణరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- నేటి నుంచి మూడో విడత నామినేషన్లు ప్రారంభం**

**నిజాంపేట్ డిసెంబర్ 2 (జనం సాక్షి)**



నిజాంపేట్ మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థులకు ముఖ్య సూచన రేపటి నుండి మూడో విడత నామినేషన్స స్టార్ట్ అవుతున్నాయి. ఎస్సై రవిగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. నామినేషన్ సెంటర్ వద్ద నుండి 100 మీటర్స్ దూరం వరకు 144 సెక్షన్ అమ లులో ఉంటుంది నామినేషన్ సెంటర్ నుండి 100మీటర్స్ దూరం లోపలకి అభ్యర్థితో పాటు ఇద్దరిని తప్ప ఎవరినిలోనికి అనుమతి లేదు ర్యాలీలు, ఊరేగింపు లు తాసిల్దార్ అనుమతి తీసుకొని చేసుకోవాలి.ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్ విలన్స్ టీమ్స్, పోలీసు, టాస్క్ ఫోర్ స్ టీమ్స్ తిరుగుతున్నాయి ఎవరైనా ఏమి కాదులే అని ఉల్లంఘన చేస్తే కేసు లు తప్పవు.ఒక ఎలక్షన్ కేసు నమోదు అయితే ఇబ్బందులు తప్పవు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



**న్యాల్ కల్, డిసెంబర్ 02, (జనం సాక్షి) :** అధికార కాంగ్రెస్ పార్టీ నుండి విపక్ష బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. తాజాగా మంగళవారం మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో.. జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావ్ సమక్షంలో సుశీలమ్మ, శ్యామ్ దాస్, వినోద్, తదితరులు చేరారు. ఇటీవల మెటల్ కుంట గ్రామ సర్పంచ్ పీటర్ రాజు, రామతీర్థం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో ఉమేష్ పాటిల్, హనీఫ్, పాండు పాటిల్, రవికుమార్, సంజీవ్, ఖైరాత్ పటేల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్**

**కోహెడ డిసెంబర్ 02: ( జనం సాక్షి):**
ఈ నెల 17 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజల కు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఎలక్షన్‌లో భాగంగా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఓటు హక్కు ను ప్రజలు స్వేచ్ఛ గా,స్వచ్ఛందంగా వినియోగించు కోవాలని ఎవరైనా ప్రలోభాలకు గురి చేసిన తలోగ్గవద్దని ఎస్సై అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతి యుతంగా సాగేందుకు మండల ప్రజలందరూ సహకరించాలని అన్నారు. అవగాహన కార్యక్రమం లో బైండ్ ఓవర్ అయిన వ్యక్తులకు పలు ముఖ్య సూచనలు చేసారు. పలు గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## చిన్న చెల్మెడ సర్పంచ్ అభ్యర్థిగా రుద్ర గాయత్రి నామినేషన్

**- ముగిసిన రెండవ విడత నామినేషన్ల**

**మునిపల్లి, డిసెంబర్ 2 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ సర్పంచ్ అభ్యర్థిగా రుద్ర గాయత్రి నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం రెండవ విడత నామినేషన్ లకు చివరి రోజు కావడంతో మండల ంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో సర్పంచ్ అభ్యర్థులుగా ఆయా రైతు వేదికలలో నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 3న నామి నేషన్ల పరిశీలన 6 న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు అభ్యర్థుల తుది జాబి తా అధికారులు ప్రకటించనున్నారు. గతంలో ఎన్నడు లెని విధంగా ఈసారి మునిపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**- సంగారెడ్డి రూరల్ ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి**

**సంగారెడ్డి, డిసెంబర్ 02 (జనం సాక్షి)**




సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే , ద్వేషపూరిత, వర్గ వైషమ్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంగారెడ్డి రూరల్ ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి, కంది ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## నేటి నుండి మూడోవ దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం

**చారకొండ, డిసెంబర్ 2 (జనంసాక్షి)**



తెలంగాణలోని రెండోవ విడత పంచాయతీ ఎన్నికలు నామినేషన్ స్వీకరణ పర్వం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ నేటినుండి మూడవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు ఈ నామి నేషన్లను స్వీకరించబడునని ఆయన తెలియజేశారు.మూడవ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించబడునని ఆయన తెలిపారు. నామినేషన్ వేయవలసిన సంబంధిత గ్రామ ప్రజలు సరైన పత్రాలతో రైతు వేదిక దగ్గరికి రావలసిందిగా ఆయన తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

**చారకొండ,డిసెంబర్ 2 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ గురు స్వామి తిరుమణి యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్,మరియు దాతలను సన్మానించారు.ఇట్టి పూజా కార్యక్రమం అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాముల కార్యక్రమములచే అత్యంత అద్భుతంగా జరిగింది.గణపతి హెూమం పల్లకి సేవా కుంకుమార్చన అష్టోత్తరం మహా పడి పూజ జరిగింది.ఈ సందర్భంగా... గురు స్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతత ప్రజల్లో భక్తిశ్రద్ధలు ఐక్యమత్యం పెంపందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇర్విన్ అయ్యప్ప స్వాములు,మాజీ ఉపసర్పంచ్ రాణి నరేందర్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు ఎరుకలి గణేష్ గౌడ్,గుండె శివ, రాచమల్ల



చంద్రశేఖర్,భూత్పూర్ శంకరయ్య, దామర వెంకటేశ్వర్లు, చింతపల్లి వెంకటయ్య, చింతపల్లి అశోక్,ఆరేళ్ల అశోక్,భూత్పూర్ రవీందర్, పగడాల ఆంజనేయులు, మురారి, చారకొండ కనకదుర్గమ్మ అమ్మవారి భక్త బృందం, గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన నిజాంపేట కాంగ్రెస్ నాయకుడు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్**

**శ్రీకాంత్ గౌడ్‌కు గులాబీ గులాభి కండువా వేసి పార్టీలో ఆహ్వానించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 2 (జనం సాక్షి):**




స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా గులాభి జెండా రెపరెలాడుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెల్దుర్తి శ్రీకాంత్గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శ్రీకాంత్ గౌడ్ గులాభి కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన పద్మదేవేందర్ రెడ్డి. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీలోనే పదేండ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధి దశలో ఉందన్నారు. పల్లె పల్లెనా అధినేత కేసీఆర్ నిధులతో అభివృద్ధి జరిగిం దన్నారు. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్. పార్టీ వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా గ్రామీణ ప్రాంతాలకు అందలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను బురిడి కొట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికి ఒక్క గ్యారంటీ కూడా సరిగా అమ్మలు కాలేదన్నారు. కాంగ్రెస్ ను నమ్మి మరోసారి మోసపోవద్దని పేర్కొన్నా రు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. నిజాంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు చల్మెటి. నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,నాయకులు రామ గౌడ్, రంజిత్ గౌడ్, మావురం రాజు తదితరులు ఉన్నారు.



## ఘనపూర్ సర్పంచ్ అభ్యర్థిగా రవి నామినేషన్

**తూప్రాన్ డిసెంబరు1 (జనం సాక్షి):**

మండలంలోని ఘన పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రవి నామినేషన్ వేశారు. గతంలో ఉప సర్పంచ్గా ప్రజలకు అందుబాటులో ఉంది సేవలు చేశానని తనను గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 02 (జనం సాక్షి)**

ఎన్నికల ఫిర్యాదులు, సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 – 276155, హెల్ప్ డెస్క్ నెంబర్ 81253 52721 ఎన్నికల ఫిర్యాదులు, సందేహాలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్‌లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## పోటాపోటీగా నామినేషన్ల దాఖలు

**- భాజా భజంత్రిలతో ఇరు పార్టీల ర్యాలీలు**

**- ముగిసిన రెండవ విడిత నామినేషన్ల పర్వం**

రాయికోడు డిసెంబర్ 2,(జనం సాక్షి)

మండల కేంద్రమైన రాయికోడు తోపాటు మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు మంగళవారం చివరి రోజు కావడంతో పోటాపోటీగా నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉదయం నుండి పలు వాహనాల లో వచ్చి భాజా భజంతులతో ఆటపాటలు నిర్వహిస్తూ ర్యాలీలు కొనసాగించారు.తమ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేశారు. రాయికోడు,నల్లంపల్లి, సింగీతం, ఔరంగ నగర్, కర్చల్, కుసునూరు, మహాబత్పూర్ గ్రామాలలో నామినేషన్ల స్వీకరణకు అధికారులు మొత్తం 7 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకరిని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,బి ఆర్ఎస్ అధ్యక్షులు సి విట్టల్, ప్రధాన కార్యదర్శి కే శంకర్,చరణ్,తుకారం, తోపాల రాములు,ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 2 (జనం సాక్షి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు, 50 మంది సీనియర్ సిటిజెన్స్ పాల్గొని సైబర్ నేరాలతో సంబంధమైన వివిధ ప్రమాదాలపై అవగాహన పొందారు. అవగాహన సదస్సులో మాట్లాడిన జిల్లా ఎస్పీ, సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్, పోలీసుల పేరుతో బెదిరింపులు, కస్టమ్స్/కోరియర్ మోసాలు, బ్యాంక్ కేవైసీ అప్‌డేట్ పేరుతో ఓటీపీ అడగడం వంటి స్కామ్‌లకు లొంగవద్దని హెచ్చరించారు. ఎస్పీ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్లు, బ్యాంక్ ఖాతా నంబర్లు, డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు, ఎటిఎం పిన్, ఓటీపీ లను ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని తెలిపారు.మోసానికి గురైనట్లు అనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, నరేందర్ గౌడ్, ప్రసన్న కుమార్, డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డీగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సిటిజెన్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# డిపిఆర్ లేని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోత పథకంను ఏ విధంగా పూర్తి చేస్తారు ?

**- నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు**
**మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**మఖ్తల్, డిసెంబర్ 02 (జనంసాక్షి)**
డిపిఆర్ లేని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏ విధంగా పూర్తి చేస్తారని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కమిషన్లు దండుకోవడానికి మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభించారని ఇప్పటివరకు డీపీఆర్ కూడా లేదని ముందు రూ.1600 కోట్లు అని ఇప్పుడు రెండువేల ఎనిమిది వందల కోట్లు అని తరువాత 4200 కోట్లని ఇప్పుడేమో 5400 కోట్లకు ప్రాజెక్టును ప్రారంభించామన్నారని ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎన్ని డబ్బులు డ్రా చేసిండ్రు ప్రజలకు చెప్పాలని బిల్లులు మాత్రం తీసుకొని కమిషన్ల డబ్బులు తీసుకున్నారని ఇక్కడ ఉన్న మంత్రి మాట్లాడుతూ ఒక్క లక్ష ఇరవై ఐదు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని అనడం అస్యాస్పదమని ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఇలా ఎన్ని రోజులు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులను ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులలో తట్టెడు మన్ను కూడా తీయలేదని ఒకటి మాత్రం వాస్తవం అని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కమిషన్ల రూపంలో 700 నుంచి 800 కోట్ల రూపాయలు డ్రా చేసుకున్నారని కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్, జూరాల ఈ ప్రాజెక్టుల ఆయకట్టును ఏమన్నా పెంచిండ్రా ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి ఎడ్యుకేషను ఇరిగేషన్ అని మాట్లాడుతున్నాడు అని గత 10 సంవత్సరాలలో గురుకులాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఈ రెండు సంవత్సరాలలో ఎన్ని ఇంతమంది విద్యార్థులు ఉన్నారో ముఖ్యమంత్రి చెప్పాలని తెలంగాణలో వందమంది విద్యార్థులు చనిపోతే అడిగే నాథుడే లేడని పురుగుల అన్నంతో విద్యార్థుల అవస్థ పడుతున్నారని గురుకుల పాఠశాలలు మూతపడి టీచర్ ఉద్యోగాలు లేక గురుకులాల బిల్లులు కట్టక తాళాలు వేసి మూతపడ్డాయి అన్నారు. నారాయణపేటకు అగ్రికల్చర్ కాలేజీ తీసుకొని వస్తే ఆ కాలేజీ ని వనపర్తిలో పెట్టిన మాట వాస్తవం కదా అని ఆయన హెచ్చరించారు. ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని వరి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థ పడుతున్నారని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటివరకు నారాయణపేట జిల్లాలో ఎన్ని రోడ్లు వేశారని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెచ్చింది కేసీఆర్ అని పాలమూరుకు నీళ్లు వస్తే కాంగ్రెస్ వాళ్ల కళ్ళకు నీళ్లు వస్తున్నాయని ఒక మంత్రి మాట్లాడుతూ ఆయన ఆర్ అండ్ బి మినిస్టర్ అని అనల సివిల్ సప్లై మినిస్టర్ అని అనాలన మాకు అర్థం కావడం లేదని ఇప్పటివరకు రాష్ట్రంలో పెన్షన్లు ఎందుకు పెంచలేదని గత ప్రభుత్వంలో ఇచ్చిన 2000 పెన్షన్లనే కొనసాగిస్తున్నారని రేషన్ కార్డులు ఇచ్చింది గత ప్రభుత్వమని ఆరు గ్యారంటీలు, 425 హామీలు అమలు చేయకుండా విజయోత్సవ సంబరాలు ఏ విధంగా జరుపుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న అనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అన్వర్,నాయకులు నరసింహారెడ్డి, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

**- సర్పంచ్ అభ్యర్థిగా పద్మావతమ్మ**

**మల్దకల్ డిసెంబర్ 2 (జనంసాక్షి)**
ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని మల్దకల్ మేజర్ సర్పంచ్ అభ్యర్థిగా పద్మావతమ్మఎలుక వెంకటన్న అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళ వారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేయాలని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే మాకు అవకాశం ఇవ్వాలన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మమ్ములను మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు మాజీ సర్పంచ్ కొంకతి నరేందర్,మధుసూదన్, పరుష,యాకోబు, నరసింహులు,ప్రభాకర్, తిమ్మప్ప, మల్దన్న,తిమ్మరాజు,గ్రామ పెద్దలు, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ ప్రయాణంలో ఇబ్బందులే

## సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా

**- మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు**



**పాపన్నపేట, డిసెంబర్ 2 (జనంసాక్షి) :**
ఈ నెల 11న జరగనున్న స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. మంగళవారం కొత్తపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన శాబాద్ తాండ,సిఎం తాండ,ఎల్లుపేట్, వెల్పుగొండ, కొత్తపల్లి, అబ్లాపూర్, అన్నారం గ్రామాలకు చెందిన ప్రజలకు ఎన్నికల నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియ కోడ్ ను ఉల్లంఘించిన,అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎలాంటి విభేదాలు,వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని,ఓటు హక్కును ప్రశాంతంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు మద్యం,డబ్బులు, ప్రోత్సహకాలతో ఓటర్లను మభ్యపెడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి పేర్లను గొప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికలలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని,సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉందన్నారు. యువత,నిరుద్యోగులపై కేసులు నమోదైతే ఉద్యోగ ప్రయాణంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, గ్రామీణ సీఐ జార్జ్,ఎస్బీ సీఐ సందీప్ రెడ్డి,సిసిఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## సంకాపురం కోసం నిరంతరం కృషి చేస్తాను

**మానవపాడు,డిసెంబర్ 2 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం.. సంకాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కురువ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ కురువ సుజాత తో పాటు 8 మంది వార్డ్ మెంబర్లు మంగళవారం నామినేషన్ వేశారు. ఉత్తనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో తదితరులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో భద్రత మీ హక్కు అవగాహన మా బాధ్యత

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 2 (జనం సాక్షి)**



జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది శాంతినగర్ గ్రామంలోని రాఘవేంద్ర హై స్కూల్, శివ శివని హై స్కూల్‌లో విద్యార్థినిల భద్రత,మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు,పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక,డిజిటల్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ,భరోసా సేవల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిల్లల రక్షణకు శక్తివంతమైన కవచంగా ఉన్న ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పి, లైంగిక దుర్వినియోగం, వేధింపులు, ట్రాఫికింగ్‌పై ఈ చట్టం ఎలా కఠిన శిక్షలు విధిస్తుందో వివరించారు. బాధితుల రక్షణ,గోప్యత పరిరక్షణతో పాటు వేగవంతంగా న్యాయం అందించే విధానాలు కూడా తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడాలు ఉదాహరణలతో వివరించడంతో పాటు, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, తెలియని వభరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్,వైద్య సహాయం,పోలీసు రక్షణ, అత్యవసర మద్దతు వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటా యని వివరించారు. అత్యవసర సేవలలో డయల్ 100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం ఎస్సై తారక, కోఆర్డినేటర్ శివాని, సిబ్బంది స్రవంతి, కవిత,రాఘవేంద్ర శివ శివని హై స్కూల్‌ల హెడ్మాస్టర్లు,టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.